# పోస్ట్‌మాన్

హోతా పద్మినీదేవి

సార్టింగ్ అయిన ఉత్తరాలని తీసుకుని సైకిలెక్కాను. నేనీ ఉద్యోగంలో చేరి రెండు నెలలే కావడం వల్లనేమో, నాలో ఉద్యోగంలోని కొత్తదనం తాలూకు హుషారు ఇంకా పోలేదు. నాకంటే తక్కువ స్థితిలో వున్న వాడిని చూసి వాడి కంటే నేను బాగున్నాననే తృప్తే నేనీ ఉద్యోగంలో చేరడానికి దోహదం చేసింది.

నిజానికి నేనీ ఉద్యోగంలో చేరడం అమ్మకి, నాన్నకి ఇష్టం లేదు. నేనేదో పెద్ద ఆఫీసర్నవ్వాలని వాళ్ళ దురాశ. నిరుద్యోగం విలయతాండవం చేస్తున్న ఈ రోజులలో నాకు ఉద్యోగం రావడం గొప్పే.

ఈ ఉద్యోగం మాత్రం తేలిగ్గా వచ్చిందా? నాన్న పోస్టల్ డిపార్ట్‌మెంటులో ఉద్యోగం చెయ్యడం వలన పైవాళ్ళ కాళ్ళు పట్టుకుని వేయించాడీ ఉద్యోగం అయిష్టంగానే.

అదీ మరో ఉద్యోగ ప్రయత్నం చేసి, ఈ ఉద్యోగం వదిలేస్తానని మాట ఇచ్చాక.

అమ్మకి సుతరామూ ఇష్టం లేదు. "ఎక్కే గుమ్మం దిగే గుమ్మంలా ఉత్తరాలు పంచియిచ్చే ఉద్యోగం ఏమిట్రా" అంది ఈసడింపుగా.

పోస్ట్‌మాన్ ఉద్యోగం అంత చులకన ఆమె దృష్టిలో.

తిలక్ 'తపాలా బంట్రోతు'లో ఏమన్నాడు?

"అదృష్టాధ్వం మీద నీ గమనం
శుభాశుభాలకి నువ్వు వర్తమానం"

అని కదూ?

తిలక్ దృష్టిలో పోస్ట్‌మాన్ గొప్పవాడు. అమ్మ దృష్టిలో మాత్రం కాదు. అంతేగా!

అక్కడికీ తిలక్‌ని చదివించాను అమ్మచేత.

"ఏదో నాలుగు డబ్బుల కోసం, పేరు కోసం రాస్తార్రా వాళ్ళు. ఆ రాసినాయన్ని పోస్ట్‌మాన్ ఉద్యోగం చేస్తాడేమో అడుగు" అంది.

ఆమెతో వాదించడం ఇష్టం లేక, యువతలకి వచ్చేసాను.

"ఏమండీ! మాకేమైనా ఉత్తరాలొచ్చాయా?" అనే పిలుపుతో ఆలోచనా స్రవంతికి అడ్డుకట్ట వేసాను.



ఉత్తరం తీసి అందించానతనికి. రావుగారింటి దగ్గర సైకిలాపాను. నాలుగు వైపులా పసుపు పెట్టిన ఆ ఇన్‌లాండ్ లెటర్‌ని అందుకుంది రావుగారి భార్య. ఆమె వీథిలోనే చదువుకుంది ఆ కవరుని. మరుక్షణం ఆమె ముఖంలో వెయ్యి సూర్యుల కాంతి.

"ఒక్క క్షణం వుండు నాయనా! మాకు మనుమడు పుట్టాడు. తీపి తీసుకుందువుగాని" అంటూ గబగబ లోపలికి వెళ్ళి రెండు లడ్లు తీసుకొచ్చి ఇచ్చింది. ఆవిడకి ధన్యవాదాలర్పించి, మళ్ళీ సైకిలెక్కాను.

వినాయకంగారి ఇంటి ముందు సైకిల్ దిగి ఉత్తరం అందించాను. నా వెనుకాల బిగ్గరగా ఏడ్పులు వినవచ్చాయి. నేను ఇచ్చిన ఉత్తరంలో మరణ వార్త వుంది కాబోలు.

మళ్ళీ తిలక్ గుర్తుకొచ్చాడు నాకు.

"నీ మేజిక్ సంచీలో నిట్టూర్పులు నవ్వులు, పువ్వులు; ఆనందాలు, అభినందనలు, ఏడుపులు ఏ క్షణంలో ఏది పైకి తీస్తావ్. ఆ క్షణాన నువ్వు రాజుతో సమానం"

ఒక బాధా వీచిక నా గుండెని కదిలించింది. నేను సైకిలెక్కి ముందుకి సాగాను.

గేటులోనే నా కోసం ఎదురు



## దువ్వెన మంచిదా? బ్రెష్ మంచిదా?

తల దువ్వుకొంటున్నప్పుడు – జుట్టు ఎంతో సున్నితమైనది కాబట్టి వాడే బ్రష్‌లు, దువ్వెనల విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలి. దువ్వెన, బ్రష్‌లు చేసే పనులు విభిన్నంగా వుంటాయి. దువ్వెన వాడటం వలన పోయేది శిరోజాల పైపైన వుండే మురికి, చిక్కులు. దీనివలన శిరోజాల కుదుళ్ళ నుంచి కొసల వరకు సహజతైలాలు పంపిణీ అవుతాయి.

బ్రష్‌ను ఉపయోగించటం వలన – కుదుళ్ళ దగ్గర ఉత్తేజాన్ని కల్గించి రక్తప్రసరణ సరిగ్గా వుండి శిరోజాలు పెరగటంలోను, ఆరోగ్యంగా వుంచటంలోను పరోక్షంగా సహాయ పడుతుంది. బ్రష్ వాడటం వలన సహజ తైలాలు పూర్తిగా కేశాలపైపంపిణీ అవుతాయి. దీంతో జుట్టు నిగనిగలాడుతూ ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

బ్రష్‌లను, దువ్వెనలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి. వీటి చివర సూదిగా కాకుండా మొద్దుగా వుండే వాటిని వాడాలి. దువ్వెన వాడేవారు దగ్గర పళ్ళుండి సూదిగా వుండేవి కాకుండా ఎడంగా, చివర మొద్దుబారినట్లుండే దువ్వెనలనే ఎంపిక చేసుకోవాలి. ప్లాస్టిక్ దువ్వెనలు, కొమ్ము దువ్వెనలు, లోహదువ్వెనలకన్నా రబ్బరు దువ్వెనలను వాడటం మంచిది.

ఇంట్లోని వారంతా ఒకే దువ్వెనను వాడటం ఆరోగ్య రీత్యా మంచిది కాదు. దువ్వెనను అప్పుడప్పుడు చాకలి సోడాద్రావణంలోగాని, సబ్బునీటిలో గాని నానబెట్టి బ్రష్‌తో శుభ్రపరచాలి.

బ్రష్ ఎంపికలో గుండ్రటి కొనలున్నదే మంచిగా ఎన్నిక వాడటం మంచిది. మృదువైన జుట్టుకు మెత్తటి బ్రష్‌నే వాడాలి.

(బ్యూటీ గైడ్ నుంచి)

చూసే అమ్మాయిని గత రెండు నెలలుగా చూస్తూనే వున్నాను. ఆమె పేరు శిల. మరి కథలే వ్రాస్తుందో, వ్యాసాలే వ్రాస్తుందో తెలియదు కాని, ఆమె పంపిన సాహితీ సంపద గోడకి కొట్టిన బంతిలా తిరిగి వస్తుందనడానికి సాక్ష్యం నేను. "అరే! ఈ రోజు కూడా ఏదో కవరు వుందే!" సైకిలాపి కవరు పైకి తీసాను. ఆమె ఆత్రంగా ఎదురువచ్చింది. కవరు అందించగానే ఆమె ముఖంలో నీలినీడలు కళ్ళల్లో గోదావరి! జాలివేసింది. వెనుదిరిగాను.

పెళ్ళలూడిపోయిన గోడలు, పెంకులు సరిగ్గా లేని ఆ ఇంటి అరుగు మీద కూర్చుని వున్న ముసలామెని చూడగానే మళ్ళీ తిలక్ గుర్తొచ్చాడు నాకు.

"గుడిసె ముందు కూర్చున్న పండు ముసలి అవ్వ
గడచిన బ్రతుకంతా కష్టపు నెత్తుటి కాలువ
కనపడీ కనపడని కళ్ళల్లో
కొడిగట్టిన ప్రాణపు దీపంలో
తాను కనిన తన ప్రాణం తనకు
మిగిలిన ఒకే ఒక స్వప్నం
తన బాబు తన వూపిరి
ఆ కుమార రత్నం అస్సాం రైఫిల్స్‌లో సోల్జర్ సిమ్మాచలం అవునో కాదో కాని, ఆమె మాత్రం
"నిరీక్షణ
క్షణ క్షణ ప్రతీక్షణ
ఒక కార్డు ముక్కయినా వ్రాసాడా?" అన్నట్టు నేను అందించే ఉత్తరం కోసం ఎదురుచూస్తూనే వుంటుంది.

తీరా నేను ఉత్తరం అందించాక, ఆమె ముఖంలో నేను ఆశించిన వెలుగు కన్పించదు. దాంట్లో లాజిక్ ఏమిటో నా కర్థం కాదు."ఆ ఉత్తరం వ్రాసిన వ్యక్తి ఆమె కొడుకు కాదా? ఆమెకి ఎవరూ లేరా?" ఇత్యాది ప్రశ్నలు నాలోనే మిగిలిపోయాయి.

సైకిల్ దిగి, ఉత్తరం అందించాను ఆమెకి. ఆమె ముఖాన్ని ఎప్పటిలాగానే నీలి మేఘం క్రమ్ముకుంది. గుండెల్ని చీల్చే నిట్టూర్పు ఆమె పెదవుల నుంచి వెలువడింది.

మళ్ళీ సైకిలెక్కాను ఆలోచిస్తూనే. ఆ ఇంట్లో ఆ ముసలామె తప్ప ఎవరూ లేరు. తోడు లేకుండా ఈ వయసులో ఒక్కర్తీ ఎలా బ్రతుకుతోంది? ఆ ముడతలు పడిన ముఖంలోని దైన్యం, నిస్సహాయత నా గుండెలని కలచివేస్తోంది.

డ్యూటీలో చేరిన ప్రతి రోజూ ఆమె తలపునకు వస్తూనే వుంది.

పది రోజులకనుకుంటా ఆమె పేరు మీద ఉత్తరం వచ్చింది మళ్ళీ. కార్డుపై వ్రాయబడిన ఆ అక్షరాల వెంట ముందు యథాలాపంగా చూసిన నా కళ్ళు ఆ ఉత్తరంలోని విషయాన్ని గ్రహించి ఆసక్తిగా పరుగులుతీశాయి. ఇతరుల ఉత్తరాలు చదవడం సంస్కారం కాదని నేను చేస్తున్న పని నా వృత్తికే కళంకం తెచ్చేదనీ నాకు తెలుసు. అయినా, నన్ను వేధిస్తున్న జవాబు దొరకని ప్రశ్నలకి జవాబు ఆ జాబు.

అది బెంగుళూర్‌లో వున్న ఆమె కొడుకు వ్రాసినది. తనకి డబ్బు చాలడం లేదు కాబట్టి ఈ నెలలో కూడా డబ్బు పంపలేకపోతున్నానని వ్రాసిన ఉత్తరం అది. నేను ఆ ఉత్తరాన్ని ఆ ముసలామెకివ్వలేదు. పదే పదే చదువుతూ వుండిపోయాను. ఎన్నిసార్లు చదివినా విషయమదే!

నేను ఊహించిన విషయం నిజమయ్యేసరికి నేనొక నిశ్చేతనావస్థలో వుండిపోయాను. బాధో, దుఃఖమో, సానుభూతో తెలియని భావం మనసుని ఆర్ద్రం చేసింది. కన్నతల్లిని నిస్సహాయ స్థితిలో ఇక్కడ ఒంటరిగా వుంచి చేతులు దులుపుకున్న ఆ కొడుకుపై కోపమూ వచ్చింది.

సమస్యకి పరిష్కారం సానుభూతి కాదు అని నాకు తెలుసు. డ్యూటీ అయ్యాక, ఇంటికి వెళ్ళి, నేను దాచుకున్న డబ్బులో మంచి రెండు వందలు తీసి పోస్టాఫీసుకి వెళ్ళి ఆమె పేర ఆమె కొడుకు పంపినట్టుగా మనియార్డర్ చేసాను.

మనియార్డర్ ఫారం మీద కొడుకు పేరు చూస్తే చాలు ముసలామె ఉప్పొంగి పోతుందని, ఆ సంతోషంలో ఆ మనియార్డర్ ఏ ఊరు నుంచి వచ్చిందో పట్టించుకోదని నాకు తెలుసు.

రెండు రోజుల తర్వాత నేను పంపిన ఆ మనియార్డర్ కూపనుతో జేబులో డబ్బుతో ఆ ఇంటి మెట్లెక్కాను.

అదుగో, ముసలామె నా కోసమే నిరీక్షిస్తోంది.

"వెళ్ళు వెళ్ళు త్వరగా, ముసలిదానికి మంచి వార్త నందించు. ముడతలు పడిన మోహం మీద ఆనందాన్ని పరికించు" అనుకుంటూ ఆ ఇంటి మెట్లెక్కాను.

కాని ఇప్పుడామె మనియార్డరు అందుకోవడానికి మన లోకంలో లేదు! ◆